# జమీన్ రైతు

సంపుటి 31 ‡ సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ‡ సంచిక 13

# వెంకటగిరిపల్లెలో నెల్లూరు న్యాయవాది హత్య!

## భూముల వివాదంలో యీ ఘాతుకం జరిగివుంటుందని అనుమానం

—— o ——

## అయిదు రోజులవరకు హత్యోదంతం బయటరాకుండా అణచివుంచబడింది

—— o ——

## హంతకుడుగా అనుమానించబడే వ్యక్తి పరారీ!

నెల్లూరు న్యాయవాది శ్రీ కె. శ్రీరంగాచారిగారు యీ నెల 16 తేది మట్ట మధ్యాహ్నం, వెంకటగిరితాలూకా చెన్నారెడ్డిపల్లెలో దారుణంగా హత్య గావింప బడ్డారు. రంగాచారిగారు హత్యగావింప బడినవార్త అయిదు రోజులవరకు బయట బడలేదు. 22 తేది ఆ వూరికి దాదాపు మూడు, నాలుగు మైళ్ల దూరంలో ఒక వాగులో అతని శవం పూడ్చిపెట్టబడివుండగా, సబ్ మేజిస్ట్రేటు సమక్షంలో బయటకు తీయబడింది.

రంగాచారికి చెన్నారెడ్డిపల్లె మజరా కలవలపూడిలో భూములున్నవని, వాటికి సంబంధించి అతనికి–వాటినిచేసే రైతులమధ్య చాలకాలంగా వివాదమున్నదని, వీటి పర్యవసానంగానే అతని ప్రాణాలుతీయడం జరిగివుంటుందని అనుమానింపబడుతున్నది.

ఈ హత్యకు సంబంధించి హంతకుడుగా అనుమానింపబడే గుమ్మడి వెంకటరాయులు పరారయ్యాడని; ఈసందర్భంలో ఉయ్యాల పెంచలురెడ్డి అంకం చినవీరయ్య అను యిద్దరు 25 తేది అరెస్టు చేయబడ్డారని తెలుస్తున్నది.

రంగాచారిగారు 12 తేది ఇంటినుండి బయలుదేరిపోయారట. పోయేటప్పుడు మక్తాధాన్యం తెచ్చుటకని మూడునాలుగురోజులుకూడా పడతాయని చెప్పిపోయాడట. వెంకటగిరి నుండిరాత్రి 16 తేది ఉదయం బయలుదేరి రైలులో ఎల్లకారు స్టేషనుకుపోయి పడక, రికార్డు అచ్చట రైల్వే అధికారులవద్దవుంచి చిన్నపరెడ్డిపల్లెకు పోయాడట. చిన్నపరెడ్డిపల్లె ఎల్లకారుస్టేషనుకు షుమారు ఒకటిన్నర మైలు దూరముంటుంది. రంగాచారిగారితో కూడా వెంకటగిరినుండి పుళ్ళపల్లి వాస్తవ్యులొకరు, వెంకటగిరి నగలవర్తకులొకరు ఎల్లకారుస్టేషనులోదిగి రంగాచారితోకూడా చిన్నపరెడ్డిపల్లె చెరువుకట్టవరకు పోయి, అచ్చటనుండి పైయిద్దరు వారివారి వూళ్ళకి పోవడం, రంగాచారిమాత్రం చిన్నపరెడ్డిపల్లెకి వెళ్లడంజరిగిందట. అక్కడ పోస్టుమాస్టరు ఇంటిలో భోజనం ఏర్పాటుచేసుకుని, కలవలపూడికివెళ్లి అక్కడ తన రైతులతో మాట్లాడి తిరిగివచ్చి భోజనంచేశారట. ఆ మధ్యాహ్నంబండికే తిరిగిరావడానికి ప్రయాణమై స్టేషనుకు వస్తూవుండగా చెరువుసమీపంలో రంగాచారిని ఎవరో గొంతుపిసికి చంపి శవాన్ని రంగాచారి తెస్తుండిన గోతాములోపెట్టి ఒక్కొక్క ఒకచోట పెట్టిపోయారని తెలుస్తున్నది. కాని ఆ రాత్రి ఆ శవాన్ని అచ్చటనుండి తీసుకొనిపోయి అచ్చటికి షుమారు మూడునాలుగుమైళ్ళదూరంలో ఓత్తూరుజిల్లా చిన్నన్నపేటసమీపంలో మనుష్య సంచారంలేని అడవిప్రదేశంలో, ఒకవాగు గర్భంలో పూడ్చిపెట్టినట్లు తెలుస్తున్నది. పూడ్చిపెట్టేముందు రంగాచారి ఒంటినవుండిన గుడ్డలనుతీసి వాటిని, గోతమును కాల్చి వేసినారనికూడా తెలుస్తున్నది.

ఈ హత్యావార్త 16 తేది సాయంకాలానికే చుట్టుప్రక్క మూడు నాలుగు వూళ్లకు తెలిసిపోయినట్లుంది. కాని 20 తేది వరకు బైట ప్రపంచానికి గాని, వెంకటగిరి పోలీసులకు గాని నెల్లూరు న్యాయవాది రంగాచారి హత్య గావింపబడినట్లు తెలియలేదు.

చిన్నపరెడ్డిపల్లె మునసబు తెలిసికూడా రిపోర్టు చేయలేదట.

### హత్యకుకారణమేమి?

ఈ హత్యకు కారణం భూమి తగాదాలేనని అంటున్నారు.

రంగాచారిగారికి కలవలపూడిలో షుమారు పది ఎకరాల భూమి వున్నది. అది యిప్పటికి ముగ్గురు రైతుల స్వాధీనములో వున్నదట. ఆ భూమికి సంబంధించి గత పది పదిహేనేండ్లుగా ఆ రైతులు–రంగాచారి మధ్య వివాదమంటున్నదట. ఆ భూములను రంగాచారి తండ్రి ఆ రైతులకు అమ్మినాడని, అవి తన తల్లిదిగాబట్టి వాటిని అమ్మే హక్కు తన తండ్రికి లేదని రంగాచారి కోర్టులో దావావేసి 1946 ప్రాంతంలో డిక్రీ పొందినాడని, ఆ భూములు కాగితంమీద తప్ప రంగాచారికి స్వాధీనం కాలేదని, ఆ రైతుల స్వాధీనంలోనే వుంటున్నవని తెలుస్తున్నది. 1956 కాలంలో రంగాచారి తన భూములలో ఇతరులు అక్రమంగా ప్రవేశించినారని, వాటిని తన స్వాధీనం చేయవలసిందిగా వెంకటగిరి పోలీసుకు రిపోర్టు చేసినాడని, అందుమీదట ఆ పోలీస్ విచారణ జరిపిందని ఆ భూములు ఎక్కడూ రంగాచారి స్వాధీనంలో లేనట్లు తేలిందని అందువల్ల పోలీస్ ప్రమేయం పెట్టుకోలేదని తెలుస్తున్నది. దానిమీదట రంగాచారి ఆ రైతులను తన భూములనుండి వెళ్ళగొట్టి అవి తన స్వాధీనం చేయవలసిందిగా కోర్టులో తిరుగా మరొక దావా వేసినాడని, అది విచారణ పూర్తిగా వచ్చిందనీ, అది రంగాచారికి అనుకూలంగా పరిణమిస్తుందేమోనని భయంతో, అసలు రంగాచారినే తుదముట్టిస్తే చిక్కుతీరిపోతుందనే వుద్దేశ్యంతో ఆ రైతులు ఈ ఘాతుక కృత్యానికి పాల్పడివుండవచ్చునని అనుమానింపబడుతున్నది. చిన్నపరెడ్డిపల్లెలో రంగాచారి హత్యకు ఇంతకంటె బలమైన కారణం లేదంటారు.

రంగాచారి అక్కడప్పుడు ఈ భూములకు సంబంధించి మక్తాధాన్యం తెచ్చుకుంటుండేవాడని, ఈ హత్యకు షుమారు పదిహేను రోజులముందు 2½ బస్తాల ధాన్యం ఆయన కలవలపూడినుండి తీసుకొనివచ్చాడని, 12 తేది తిరుగా వెంకటగిరికి పోయేటప్పుడుకూడా, కొరవ మక్తాధాన్యం ఇస్తామని రమ్మని ఆ రైతులు కాబు ప్రాకారని గోతాలు, ఇవ్వవలసిందిగా ఇంట్లో చెప్పి మూడునాలుగు రోజులు పడతాయని చెప్పి వెళ్లినట్టు కట్టించుకొనిపోయాడని రంగాచారి ఇంట్లో విచారించగా తెలుస్తున్నది.

### హత్యవార్త ఎట్లాబయటకువచ్చింది?

20 తేది వుదయానికి వెంకటగిరి పోలీసుకు ఈ హత్య వార్త ఉత్తరంలో తెలిసినట్లుంది. ఎవరో ఆకాశరామన్న జాబుద్వారా దీన్ని తెలిపారంటారు. ఆదివారమే పోలీస్ చిన్నపరెడ్డిపల్లె కలవలపూడి గ్రామాలకుపోయి దర్యాప్తు చేశారట. ఆమధ్యాహ్నమే గూడూరులోకూడా సబ్ మేజిస్ట్రేటుకోర్టుకు వచ్చివుండిన వెంకటగిరి వాస్తవ్యులొకరు ఈహత్య విషయము బయటపెట్టారనికూడా అంటారు. ఈవార్త అట్లాఅట్లా అందరికీ తెలిసిపోయింది. గూడూరు వకీలు శ్రీరంగారు ఈ వార్తను రంగాచారి కుటుంబీకులకు తెల్పినారట.

### హంతకుని పరారీ

20 తేది చిన్నపరెడ్డిపల్లెకుపోయిన పోలీస్

—కొరవ 4వ పేజీలో

నిర్మల స్పెషల్ * * *

కాఫీపొడి - వక్కపొడి

❖ కాఫీ గింజలు వేయించినవి

పచ్చివి అమ్మబడును

నిర్మల కాఫీవర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

